## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.30-08-2024 శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,

విజయవాడ, తేది: 28-08-2024. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/33- ది.26-07-2024 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/34- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 64 శానిటరీ డివిజనులలో ప్రతి నిత్యము ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయుటకు గాను రాష్ట్ర ప్రభుత్వము వారు 225 CNG ఆటోలను కేటాయించుట జరిగినది. సదరు CNG ఆటోల ద్వారా ప్రతినిత్యము మూడు సర్కిల్స్ పరిధిలో వారికి కేటాయించిన డివిజన్లలో ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయుట జరుగుచున్నది. సర్కిల్-1,2 ల పరిధిలో సేకరించిన చెత్తను అజిత్ సింగ్ నగర్ నందు గల నగర పాలక సంస్థ ట్రాన్స్ఫర్ స్టేషన్ కు తరలించుట జరుగుచున్నది. అదే విధముగా సర్కిల్-3 పరిధిలో సేకరించిన చెత్తను ఆటోనగర్ నందు గల నగర పాలక సంస్థ ట్రాన్స్ఫర్ స్టేషన్ కు తరలించుట జరుగుచున్నది.

మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు రూల్స్ ప్రకారం, సదరు CNG ఆటోల ద్వారా సేకరించబడిన చెత్తను వేరు చేసి జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ వారికి కంపాక్టర్ వెహికల్స్ ద్వారా చెత్తను తరలించుట జరుగుచున్నది. ఈ క్రమములో చెత్తను వేయింగ్ బ్రిడ్జి ద్వారా బరువు నిర్ధారణ చేయవలసి యున్నది. సర్కిల్-1 మరియు 2 ల పరిధిలో సేకరించిన చెత్తను బరువు నిర్ధారణ చేయుటకు అజిత్ సింగ్ నగర్ ట్రాన్స్ఫర్ స్టేషన్ నందు నగర పాలక సంస్థ కు సొంతముగా వేయింగ్ బ్రిడ్జి కలదు. కానీ సర్కిల్ -3 పరిధిలో వేయింగ్ బ్రిడ్జి లేనందున M/s. Mahavir weight Bridge, ఆటో నగర్ వారికి సేకరించబడిన చెత్త బరువు టన్నుకు రూ.27/-లు చొప్పున చెల్లించు పద్ధతి పై ది.25-07-2022 నుండి 2 సంవత్సరముల పాటు కేటాయించుట జరిగినది. ఇందు నిమిత్తము సగటున నెలకు రూ.1,20,000/-లు చొప్పున 2 సంవత్సరములకు షుమారుగా రూ.28,80,000/-లు ఖర్చు అగుచున్నది.

కావున సదరు వేయింగ్ బ్రిడ్జి కాంట్రాక్టు M/s. Mahavir weight Bridge, ఆటో నగర్ వారికి ది.25-07-2022 నుండి 2 సంవత్సరముల పాటు టన్నుకు రూ.27/-లు చెల్లించు పద్ధతిపై పనులను కేటాయించినందున మరియు ఇందు నిమిత్తము 2 సంవత్సరముల పాటు అగు మొత్తము ఖర్చు రూ.28,80,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి చెల్లించు విషయములో ఆఫీసు వారు తీసుకున్న నిర్ణయమును ర్యాటిపై చేయవలసినదిగా స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

**(**Rc.F**10-102200/2021)**

*(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.28, తేది.26-07-2024 నందు వాయిదా వేయడమైనది)*

3/35- 58వ డివిజన్ నందమూరి నగర్ ఎక్స్టెన్షన్ ఏరియా నివాసులకు నీటి సరఫరా కోసం నూతనముగా నిర్మించుచున్న ELSR కాంపౌండ్ ను సంరక్షించడానికి ప్రహరీ గోడ నిర్మించవలసి వున్నది.

| Sl.No. | Name of Work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction of Compound wall to Newly Constructed ELSR at Nandamuri Nagar Extension area in Works Division - II Area. | **33.00** |
| | Total | **33.00** |

పైన తెలుపబడిన పని అత్యవసరము కావున అంచనా ఖర్చు రూ:33.00 లక్షలు వి.యం.సి సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.No.E11-109062/2024)

4/36- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 19వ శానిటరీ డివిజను నందు అవుట్ సోర్సింగ్ వర్కర్ (APCOS) గా, APCOS ID.No.105636674 కలిగి పనిచేయుచున్న శ్రీ రెడ్డి నాగేశ్వరరావు ది.25-06-2024న అనారోగ్యము కారణముగా మరణించినారు.

శ్రీమతి రెడ్డి ఈశ్వరమ్మ, W/o. రెడ్డి నాగేశ్వరరావు గారు తన భర్త విజయావాడ నగరపాలక సంస్థలో అవుట్ సోర్సింగ్ వర్కర్ గా పనిచేయుచూ అనారోగ్య కారణముగా మరణించినందున, తనకు మానవతా ధృక్పధంతో నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.2,00,000/-లు మరియు అవుట్ సోర్సింగ్ పద్ధతిపై తన భర్త స్థానములో వారి కుమారుడు శ్రీ రెడ్డి దుర్గారావుకు ఉద్యోగము కల్పించవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 FINANCE (HR.I-Plg. & Policy), Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కర్ సర్వీసులో ఉండగా మరణించిన రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా)ను జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు మరియు చనిపోయిన రెడ్డి నాగేశ్వరరావు స్థానములో వారి కుమారుడు శ్రీ రెడ్డి దుర్గారావుకు అవుట్ సోర్సింగ్ పద్ధతిన APCOS ద్వారా ఉద్యోగము కల్పించుటకుగాను గౌరవ స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. ఎఫ్15-110308/2024)

5/37- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కెనాల్ రోడ్ పార్కింగ్ ప్రదేశము – వినాయకుని గుడి వెనుక గల పార్కింగ్ ప్రదేశము నందలి పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు ఇచ్చుటకుగాను ది.24-07-2024న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.25-07-2024న దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.08-08-2024వ తేది సాయంత్రము 4.00 గం.లకు టెండరు కమిటీ ఆధ్వర్యములో ఎస్టేట్ విభాగము

నందు బహిరంగ వేలము నిర్వహించడమైనది. టెండరు నందు పాల్గొనిన టెండరుదారులు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండర్ల నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ వివరములు ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

కెనాల్ రోడ్ పార్కింగ్ ప్రదేశము – వినాయకుని గుడి వెనుక గల పార్కింగ్ ప్రదేశము:

| వ. సెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | మైలవరపు వినయ్ దీపక్ కుమార్, S/o. యం.వీరబాబు | 6,34,438/- | 32,00,555/- | -- | 1,59,000/- | బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన టెండరుదారుడు |
| 2 | పెన్నం రజనీకుమార్, S/o. వి.చంద్రమౌళీశ్వర రావు | 6,34,438/- | 22,22,222/- | 30,50,000/- | 1,58,610/- | -- |
| 3 | తాడిశెట్టి అశోక్ కుమార్, S/o. టి.చంద్రశేఖర రావు | 6,34,438/- | 27,09,999/- | 30,40,000/- | 1,60,000/- | -- |
| 4 | పేరాబత్తుల వీర కుమార్, S/o. పి.వెంకటేశ్వర రావు | 6,34,438/- | 24,00,577/- | 12,10,000/- | 1,59,000/- | -- |
| 5 | పరసా సురేష్ కుమార్, S/o. పి. వీర నాగేశ్వర రావు | 6,34,438/- | 23,45,677/- | -- | 1,58,610/- | -- |
| 6 | దాడి జగన్నాధరావు, S/o. డి.అప్పల నాయుడు | 6,34,438/- | 23,00,000/- | 30,30,000/- | 1,58,610/- | -- |
| 7 | గాది ఏసుదాస్, S/o. జి.దుర్గ ప్రసాద్ | 6,34,438/- | 21,50,000/- | 26,05,000/- | 1,58,610/- | -- |
| 8 | తుపాకుల సురేష్, S/o. టి.రాము | 6,34,438/- | 20,50,009/- | -- | 1,58,610/- | -- |
| 9 | రామకృష్ణ చల్లపల్లి, S/o. సిహెచ్. రామరావు | 6,34,438/- | 20,04,000/- | 28,00,000/- | 1,58,610/- | -- |
| 10 | పగడాల మౌలిక, C/o. నరసింహాల ఈశ్వర్, | 6,34,438/- | 18,91,516/- | -- | 1,58,610/- | -- |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 11 | బైపిళ్ళ నరేష్,<br>S/o. బి.రామచంద్రరావు | 6,34,438/- | 18,25,182/- | 12,00,000/- | 1,58,610/- | -- |
| 12 | పల్లపాటి త్రినాథ్,<br>S/o. పి. శ్రీనివాస రావు | 6,34,438/- | 18,02,428/- | -- | 1,60,000/- | -- |
| 13 | పీసా అరుణ్ కుమార్<br>S/o. పి. శ్రీనివాస రావు | 6,34,438/- | 18,00,009/- | -- | 1,59,000/- | -- |
| 14 | బండి లక్ష్మి నాగసాయిరామ్,<br>D/o. బి.వెంకటేశ్వర రావు | 6,34,438/- | 16,97,786/- | -- | 1,58,610/- | -- |
| 15 | తోట జగదీష్,<br>S/o. టి.రామకృష్ణ ప్రసాద్ | 6,34,438/- | 16,87,777/- | -- | 1,58,610/- | -- |
| 16 | బుద్దా దివాకర్ బాబు,<br>S/o. బి.భాస్కర్ రావు | 6,34,438/- | 13,90,000/- | 24,50,000/- | 1,58,610/- | -- |
| 17 | నరసింహాల ఈశ్వర్,<br>S/o. యస్.శ్రీనివాసరావు | 6,34,438/- | 13,80,786/- | -- | 1,58,610/- | -- |
| 18 | షేక్ ఖాశిం,<br>S/o. షేక్ మహబూబ్ బాషా | 6,34,438/- | 13,07,005/- | -- | 1,60,000/- | -- |
| 19 | గొరిపర్తి హనుమంత రావు,<br>S/o. జి.వెంకటేశ్వర రావు | 6,34,438/- | 13,04,000/- | -- | 1,60,000/- | -- |
| 20 | అడపా శ్రీనివాస్,<br>S/o. ఎ.సూర్యనారాయణ | 6,34,438/- | 12,12,012/- | -- | 1,58,610/- | -- |
| 21 | అద్దంకి వెంకట<br>నాగేశ్వరరావు,<br>S/o. ఎ.పద్మరాజు | 6,34,438/- | 12,00,000/- | 23,00,000/- | 1,58,610/- | -- |
| 22 | మేకల సోమేశ్వరరావు,<br>S/o. యం.రంగారావు | 6,34,438/- | 11,00,000/- | -- | 1,58,610/- | -- |
| 23 | దేరంగుల వెంకట<br>రమణారావు,<br>S/o. డి.సైదులు | 6,34,438/- | 10,00,000/- | -- | 1,58,610/- | -- |
| 24 | మరుపిళ్ళ రవికుమార్,<br>S/o. యం.అయ్యన్న | 6,34,438/- | 9,00,000/- | -- | 1,58,610/- | -- |
| 25 | పరిమి గణేష్,<br>S/o. పి.వీరభద్ర రావు | 6,34,438/- | 8,01,045/- | -- | 1,58,610/- | -- |
| 26 | లంకలపల్లి గురునాధ రావు,<br>S/o. యల్.లక్షణ రావు | 6,34,438/- | 7,00,000/- | -- | 1,58,610/- | -- |
| 27 | నేమాల సంజీవ రావు,<br>S/o. యస్.మహేష్ | 6,34,438/- | 2,00,000/- | -- | 1,58,610/- | -- |

శ్రీ మైలవరపు వినయ్ దీపక్ కుమార్, S/o. యం.వీరబాబు గారు సీల్డ్ టెండరు నందు రూ.32,00,555/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.25,66,117/-లు అదనముగా ఉన్నది.

**శ్రీ మైలవరపు వినయ్ దీపక్ కుమార్ గారు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము రూ.32,00,555/-లు ఆఫర్ చేసినందున, సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.8,00,139/- (రూ.2,66,713/-** X **3 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ మరియు మిగిలిన తొమ్మిది (9) నెలల మొత్తము ను చెక్ (**cheque**) రూపములో 9 చెక్కులు (**Advance Cheques**) ముందుగానే ఇచ్చిన తదుపరి కెనాల్ రోడ్ పార్కింగ్ ప్రదేశము – వినాయకుని గుడి వెనుక గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ మైలవరపు వినయ్ దీపక్ కుమార్,** S/o. **యం.వీరబాబు గారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.**
**(**Rc.N**2-106343/2023 –** E.No.**37055)**

6/38- **ది చైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ వారు ది.13-08-2024న గల లేఖ నందు అమరావతి అభివృద్ధి, అమలు, నిర్వహణ మరియు నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "అమరావతి డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ (**ADCL**)" ని ఏర్పాటు చేసిందని, సదరు** ADCL **వారు ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని విజయవాడలో వివిధ మౌలిక సదుపాయాల పనులు, పచ్చదనం ప్రాజెక్టులు మొదలైన ప్రాజెక్టులను చేపట్టి, సదరు ప్రాజెక్టులను సమీక్షించడానికి, వివిధ ప్రాంతాల నుండి విచ్చేయు నిపుణుల సందర్శన కొరకు కార్యాలయము ఏర్పాటు చేయుట కొరకు విజయవాడలోని బృందావనం కాలనీలో మున్సిపల్ గెస్ట్ హౌస్‌ను అద్దె ప్రాతిపదికన కేటాయించవలసినదిగా కోరినారు.**

**అందుపై బృందావన్ కాలనీ నందు విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గెస్ట్ హౌస్ (చీఫ్ ఇంజనీర్స్ బంగ్లా) ఖాళీగా ఉన్నదని రెవెన్యూ ఇన్స్పెక్టర్-**III **(ఎస్టేట్స్) వారి రిమార్కుల నందు తెలియజేసియున్నారు.**

**ప్రభుత్వము వారు** G.O.Ms.No.**37,** Finance **(**FMU-TR&B**)** Department**,** dt.**07-03-2016 నందు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయములు ప్రైవేటు బిల్డింగ్ లలో ఏర్పాటు చేసుకొను సందర్భములో చెల్లించవలసిన అద్దెను విజయవాడ ప్రాంతములో చ.అ నకు రూ.15/-లు చెల్లించవలసినదిగాను మరియు ప్రతి రెండు సంవత్సరముల లీజు కాలము తదుపరి నిర్ణయించిన అద్దె పై 5% పెంపుదలతో చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసి యున్నారు.**

**కావున, ది చైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ వారు కోరిన విధముగా బృందావన కాలనీ నందు విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గెస్ట్ హౌస్ (చీఫ్ ఇంజనీర్స్ బంగ్లా) నందలి 1,596.66 చ.అడుగుల విస్తీర్ణము గల స్థలము నందు వారి కార్యాలయము** ADCL**ని ఏర్పాటు చేసుకొనుటకు, పై పేర్కొనిన ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి చ.అ నకు రూ.15/-లు చొప్పున లెక్కించగా, నెలసరి అద్దె రూ.23,950/- (1596.66** Sft. X Rs.**15/-** per Sft.**)లుగా నిర్ణయిస్తూ మరియు ప్రతి రెండు సంవత్సరముల బ్లాక్ పీరియడ్ కు కొనసాగుచున్న అద్దెపై 5% పెంపుదలతో అద్దె వసూలు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.**

**(**Rc.N**5-112100/2024 –** E.No.**63727)**

7/39- విజయవాడ నగరపాలక సంస్థ 23వ డివిజన్ సూర్యారావు పేట లో గల దాసరి వారి వీధి హాస్పిటల్ జోన్ అయినందున నిత్యం అత్యంత ట్రాఫిక్ రాకపోకలు జరిగే రోడ్డు కనుక బి.టి. లేయరు బాగా పాడై గుంతలు పడుట వలన ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నది. కావున సదరు దాసరి వారి వీధి కి (ఏలూరు రోడ్డు నుంచి బోయపాటి రోడ్డు కూడలి వరకు) బి.టి. రోడ్డు వేయవలసిన ఆవస్యకత ఉన్నది మరియు 23వ వార్డు మెంబరు శ్రీ నెలిబండ్ల బాలస్వామి గారి ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ వారు ది:29.06.2024 నాడు ఆమోదించి కౌన్సిల్ వారి ముందుంచడమైనది. తదుపరి కౌన్సిల్ వారు ది: 10.07.2024న తీర్మానము నెం.37/37 నందు ఆమోదించడమైనది.

| Sl.No. | Name of Work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| **1** | Providing of BT Surface road to Dasari vari street from Eluru road to Boyapati vari street in **23**rd Division. | **32.87** |

కావున సదరు దాసరి వారి వీధికి బి.టి. రోడ్డు వేయుట కొరకు రూ.32.87 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

**(**Rc.E**11-112176/2024)**

8/40- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో గల బి.ఆర్.టి.యస్. రోడ్డు మరియు రైవస్ కాలువ ఒడ్డున గల ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ విభాగం వారు తొలగించినందున సదరు ప్రాంతం తిరిగి ఆక్రమణలకు గురి కాకుండా ఉంచుటకు బి.ఆర్.టి.యస్. రోడ్డు మధురానగర్ శివాలయం వంతెన నుంచి పడవలరేవు వరకు రైవస్ కాలువ ఒడ్డునకు ఫుట్ పాత్ ను ఏర్పాటు చేయవలసిన ఆవస్యకత ఉన్నది.

కావున సదరు బి.ఆర్.టి.యస్. రోడ్డు మధురానగర్ శివాలయం వంతెన నుంచి పడవలరేవు వరకు రైవస్ కాలువ ఒడ్డునకు ఫుట్ పాత్ ను ఏర్పాటు చేయుట కొరకు రూ.37.40 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| Sl.No. | Name of Work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| **1** | Providing Footpath for BRTS road along Ryvas canal bund from Madhuranagar Sivalayam bridge to Padavalarevu in Works Division-II. | **37.40** |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

**(**Rc.E**11-112180/2024)**

9/41- **విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో గల బి.ఆర్.టి.యస్. రోడ్డు మరియు రైవస్ కాలువ ఒడ్డున గల ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ విభాగం వారు తొలగించినందున సదరు ప్రాంతం తిరిగి ఆక్రమణలకు గురి కాకుండా ఉంచుటకు బి.ఆర్.టి.యస్. రోడ్డు మధురానగర్ శివాలయం వంతెన నుంచి పడవలరేవు వరకు రైవస్ కాలువ ఒడ్డునకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిన ఆవస్యకత ఉన్నది.**

**కావున సదరు బి.ఆర్.టి.యస్. రోడ్డు మధురానగర్ శివాలయం వంతెన నుంచి పడవలరేవు వరకు రైవస్ కాలువ ఒడ్డునకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట కొరకు రూ.30.22 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.**

| Sl.No. | Name of Work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| **1** | Providing GI linke mesh fencing to BRTS Road along Ryvas canal bund from Madhuranagar Sivalayam bridge to Padavalarevu in Works Division-II. | **30.22** |

**కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.**

**(**Rc. E**11- 112182/2024)**

10/42- **విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-III పరిధిలో ఉన్న 18వ డివిజన్ లోని వారధి వద్ద నూతనముగా అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్ పార్క్‌కు ప్రజలను అనుమతించవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థ హార్టికల్చర్ విభాగము నుండి ప్రతిపాదన కోరియున్నారు.**

**Ticket Rates for River Front Park, Varadhi**

a**)** Ticket Rates for Visitors

- Adults — Rs.**20/-** **(**Above **6** Years onwards**)**
- Children's — Rs.**10/-** **(1** to **6** Years**)**

b**)** Vehicle Parking

- **4** Wheeler — Rs**.50/-**
- **2** Wheeler — Rs**.20/-**

c**)** Camera **&** Video

- Camera — Rs**.20/-**
- Video — Rs**.100/-**

d**)** TV Serials Shooting

- TV Serials Shooting **(**Short Films**)** — Rs**.5,000/-** Per Day
- Video Shooting for Birthdays **/** Marriage Days **(**Handy cams**)** — Rs**.1,000/-** Per Day

e**)** Cinema Shootings

- Cinema Shootings — Rs.**10,000/**- Per Hour

f) <u>School Children</u>

| | |
|---|---|
| ➢ Private School Children (Advance Permission Letter from the Head Master to be Submitted) | Normal Rate - Rs.**10/**- Per Head<br>"**50%** Concession" Rate - Rs.**5/**- Per Head |
| ➢ Govt. School Children (Advance Permission Letter to be Submitted by the Head Master) | Normal Rate - Rs.**10/**- Per Head<br>"**75%** Concession" Rate - Rs.**2.50/**- Per Head |

g) <u>Walkers & Yoga People</u>

| | <u>Membership per Month</u> |
|---|---|
| ➢ Adult Visitors (**5:30** to **8:30** AM) | Rs.**300/**- |
| ➢ Children Visitors (**5:30** to **8:30** AM) | "No Charge" |
| ➢ Parking **4** Wheelers (**5:30** to **8:30** AM) | Rs.**1,000/**- |
| ➢ Parking **2** Wheelers (**5:30** to **8:30** AM) | Rs.**500/**- |

**కావున పైన తెలిపిన కార్యక్రమాలను జరుపుటకు సాధారణ టికెట్ తీసుకొని పైన తెలిపిన రుసుమును చెల్లించి సంధర్శకులు రివర్ ఫ్రంట్ పార్క్‌లో కార్యక్రమాలను జరుపుటకు కొన్ని నియమ నిబంధనలను తయారు చేసి ఈ క్రింది విధముగా అనుమతి కొరకు సమర్పించడమైనది.**

**<u>సంధర్శకులు పాటించవలసిననియమనిబంధనలు:</u>**

- **రివర్ ఫ్రంట్ పార్క్ లోనికి వాకింగ్ మరియు యోగా చేయుటకు అనుమతించు సమయములు. (ఉదయం 5.30 గంటల నుండి 8.30 గంటల వరకు ; 8.30 గంటల తర్వాత అనుమతించబడరు).**
- **వ్యర్ధపదార్ధములు తప్పనిసరిగా డస్ట్ బిన్ లో వేయ్యవలెను, క్రింద పడవేయరాదు.**
- **పార్కులోని మరుగుదొడ్లను ఉపయోగించుకొనవలెను. గ్రీనరీ మరియు ఇతర ప్రదేశాలలో మల మూత్ర విసర్జనలు చేయరాదు.**
- **పార్కులోని సెక్యూరిటీ గార్డ్స్ చెప్పిన విధంగా సహకరించవలెను. అతనితో అమర్యాదగా ప్రవర్తించరాదు.**
- **వాహనములను పార్కింగ్ ప్రదేశములోనే నిలుపవలెను. ఈ విషయములో పార్క్ సిబ్బందితో సహకరించవలెను.**
- **పార్కులోని గ్రీనరీ మరియు సివిల్ వర్క్స్ కు సంబంధించినవి పాడు చెయ్యరాదు. అలాగు చేసిన యెడల తగు చర్యలు తీసుకోనబడును మరియు వారి వద్ద నుండి రుసుము వసూలు చేయబడును.**
- **వాకింగ్ మరియు యోగా చేయుటకు వచ్చిన వ్యక్తులకు ఏవైనా ఇబ్బందులు గానీ అభ్యంతరాలు గానీ ఉన్నచో సంప్రదించవలసిన ఫోన్ నెం.**Deputy Director of Horticulture– **9866514154**, Park Supervisor – **7981300929.**

**కావున రివర్ ఫ్రంట్ పార్క్ లో ఆసక్తి కల సందర్శకులు పైన తెలిపిన ప్రత్యేకమైన కార్యక్రమాలను జరుపుకొనుటకు రేట్లు మరియు నియమ నిబంధనలను తయారు చేసి స్థాయి సంఘం వారి ఆమోదం కొరకు ప్రతిపాదనలు సమర్పించడమైనది.**

(Rc.H**1**-**112139/2024**)

11/43- **విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-**II **పరిధిలోని అజిత్ సింగ్ నగర్ నందు ఉన్న 59 & 60 డివిజన్లలో నూతనముగా అభివృద్ధి చేసిన** RRR Knowledge Center & Park **లోనికి సందర్శకులను అనుమతించుటకు అధికారులతో చర్చించిన పిదప సందర్శకులు చెల్లించవలసిన ప్రవేశ రుసుము వివరములను తయారు చేసి విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యాన విభాగము ద్వారా ప్రతిపాదన కోరియున్నారు.**

**Ticket Rates for RRR Knowledge Center & Park, Ajith Singh Nagar**

| | |
|---|---|
| a) Ticket Rates for Visitors | |
| ➢ Adults | Rs.20/- (Above 6 Years) |
| ➢ Children's | Rs.10/- (1 to 6 Years) |
| b) Vehicle Parking | |
| ➢ 4 Wheeler | Rs.30/- |
| ➢ 2 Wheeler | Rs.10/- |
| c) Camera & Video | |
| ➢ Camera | Rs.20/- |
| ➢ Video | Rs.100/- |
| d) TV Serials Shooting | |
| ➢ TV Serials Shooting (Short Films) | Rs.2,000/- Per Day |
| ➢ Video Shooting for Birthdays / Marriage Days (Handy cams) | Rs.500/- Per Day |
| e) Cinema Shootings | |
| ➢ Cinema Shootings | Rs.5,000/- Per Hour |
| f) School Children | |
| ➢ Private School Children (Advance Permission Letter from the Head Master to be Submitted) | Normal Rate - Rs.20/- Per Head<br>"50% Concession" Rate - Rs.10/- Per Head |
| ➢ Govt. School Children (Advance Permission Letter to be Submitted by the Head Master) | Normal Rate - Rs.20/- Per Head<br>"75% Concession" Rate - Rs.5/- Per Head |

**కావున పైన తెలిపిన కార్యక్రమాలను జరుపుటకు సాధారణ టికెట్ తీసుకొని పైన తెలిపిన రుసుమును చెల్లించి సంధర్శకులు RRR Knowledge Center & Park లో కార్యక్రమాలను జరుపుటకు కొన్ని నియమ నిబంధనలను తయారు చేసి ఈ క్రింది విధముగా అనుమతి కొరకు సమర్పించడమైనది.**

**సంధర్శకులు పాటించవలసిన నియమ నిబంధనలు:**

- RRR Knowledge Center & Park **లోనికి వాకింగ్ మరియు యోగా చేయుటకు అనుమతించు సమయములు. (ఉదయం 5.30 గంటల నుండి 8.30 గంటల వరకు ; 8.30 గంటల తర్వాత అనుమతించబడరు).**
- **వ్యర్ధ పదార్ధములు తప్పనిసరిగా డస్ట్ బిన్ లో వెయ్యవలెను, క్రింద పడవేయరాదు.**
- **పార్కులోని మరుగుదొడ్లను ఉపయోగించుకొనవలెను. గ్రీనరీ మరియు ఇతర ప్రదేశాలలో మలమూత్ర విసర్జనలు చేయరాదు.**
- **పార్కులోని సెక్యూరిటీ గార్డ్స్ చెప్పిన విధంగా సహకరించవలెను. అతనితో అమర్యాదగా ప్రవర్తించరాదు.**
- **వాహనములను పార్కింగ్ ప్రదేశములోనే నిలుపవలెను. ఈ విషయములో పార్క్ సిబ్బందితో సహకరించవలెను.**
- **పార్కులోని గ్రీనరీ మరియు సివిల్ వర్క్స్ కు సంబంధించినవి పాడు చెయ్యరాదు. అలాగు చేసిన యెడల తగుచర్యలు తీసుకోనబడును మరియు వారి వద్ద నుండి రుసుము వసూలు చేయబడును.**
- **వాకింగ్ మరియు యోగా చేయుటకు వచ్చిన వ్యక్తులకు ఏవైనా ఇబ్బందులు గానీ అభ్యంతరాలు గానీ ఉన్నచో సంప్రదించవలసిన ఫోన్ నెం.**Deputy Director of Horticulture – **9866514154**, Park Supervisor – **9959911593.**

**కావున** RRR Knowledge Center & Park **లో ఆసక్తిగల సందర్శకులు పైన తెలిపిన కార్యక్రమాలను జరుపుకొనుటకు రేట్లు మరియు నియమ నిబంధనలను తయారు చేసి స్థాయి సంఘం వారి ఆమోదం కొరకు ప్రతిపాదనలు సమర్పించడమైనది.**

(Rc.H1-112277/2024)

12/44- **విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II పరిధిలో ఉన్న 61వ డివిజన్ నందు పాయకాపురంలో నూతనముగా అభివృద్ధి చేసిన** Dr. Y.S.R **పార్క్ (**Payakapuram water body**) లోనికి సందర్శకులను అనుమతించుటకు అధికారులతో చర్చించిన పిదప సందర్శకులు చెల్లించవలసిన ప్రవేశ రుసుము వివరములను తయారు చేసి విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యాన విభాగము ద్వారా ప్రతిపాదన కోరియున్నారు.**

**Ticket Rates for Dr. Y.S.R. Park (Payakapuram water body), Payakapuram**

| | |
|---|---|
| a) Ticket Rates for Visitors | |
| ➢ Adults | Rs.**10/- (**Above **6** Years**)** |
| ➢ Children's | Rs.**5/- (1** to **6** Years**)** |
| b) Vehicle Parking | |
| ➢ **4** Wheeler | Rs.**30/-** |
| ➢ **2** Wheeler | Rs.**10/-** |
| c) Camera & Video | |
| ➢ Camera | Rs.**20/-** |
| ➢ Video | Rs.**100/-** |
| d) TV Serials Shooting | |
| ➢ TV Serials Shooting **(**Short Films**)** | Rs.**2,000/-** Per Day |
| ➢ Video Shooting for Birthdays / Marriage Days **(**Handy cams**)** | Rs.**500/-** Per Day |
| e) Cinema Shootings | |
| ➢ Cinema Shootings | Rs.**5,000/-** Per Hour |
| f) School Children | |
| ➢ Private School Children **(**Advance Permission Letter from the Head Master to be Submitted**)** | Normal Rate - Rs.**10/-** Per Head<br>"**50%** Concession" Rate - Rs.**5/-** Per Head |
| ➢ Govt. School Children **(**Advance Permission Letter to be Submitted by the Head Master**)** | Normal Rate - Rs.**10/-** Per Head<br>"**75%** Concession" Rate - Rs.**2.50/-** Per Head |

g) Walkers & Yoga People — Membership per Month

| | |
|---|---|
| ➢ Adult Visitors **(5:30** to **8:30** AM**)** | Rs.**100/-** |
| ➢ Children | **"Free"** |
| ➢ Parking **4** Wheelers **(5:30** to **8:30** AM**)** | Rs.**200/-** |
| ➢ Parking **2** Wheelers **(5:30** to **8:30** AM**)** | Rs.**100/-** |

**కావున పైన తెలిపిన కార్యక్రమాలను జరుపుటకు సాధారణ టికెట్ తీసుకొని పైన తెలిపిన రుసుమును చెల్లించి సంధర్శకులు** Dr. Y.S.R **పార్క్ (**Payakapuram water body**) లో కార్యక్రమాలను జరుపుటకు కొన్ని నియమ నిబంధనలను తయారు చేసి ఈ క్రింది విధముగా అనుమతి కొరకు సమర్పించడమైనది.**

**సందర్శకులు పాటించవలసిన నియమ నిబంధనలు:**

- **Dr. Y.S.R పార్క్ లోనికి వాకింగ్ మరియు యోగా చేయుటకు అనుమతించు సమయములు. (ఉదయం 5.30 గంటల నుండి 8.30 గంటల వరకు ; 8.30 గంటల తర్వాత అనుమతించబడరు).**
- **వ్యర్థ పదార్థములు తప్పనిసరిగా డస్ట్ బిన్ లో వేయ్యవలెను, క్రింద పడవేయరాదు.**
- **పార్కులోని మరుగుదొడ్లను ఉపయోగించుకొనవలెను. గ్రీనరీ మరియు ఇతర ప్రదేశాలలో మల మూత్ర విసర్జనలు చేయరాదు.**
- **పార్కులోని సెక్యూరిటీ గార్డ్స్ చెప్పిన విధంగా సహకరించవలెను. అతనితో అమర్యాదగా ప్రవర్తించరాదు.**
- **వాహనములను పార్కింగ్ ప్రదేశములోనే నిలుపవలెను. ఈ విషయములో పార్క్ సిబ్బందితో సహకరించవలెను.**
- **పార్కులోని గ్రీనరీ మరియు సివిల్ వర్క్స్ కు సంబంధించినవి పాడు చెయ్యరాదు. అలాగు చేసిన యెడల తగు చర్యలు తీసుకోనబడును మరియు వారి వద్ద నుండి రుసుము వసూలు చేయబడును.**
- **వాకింగ్ మరియు యోగా చేయుటకు వచ్చిన వ్యక్తులకు ఏవైన ఇబ్బందులు గానీ, అభ్యంతరాలు గానీ ఉన్నచో సంప్రదించవలసిన ఫోన్ నెం.**Deputy Director of Horticulture **– 9866514154,** Park Supervisor **– 7981300929.**

**కావున** Dr. Y.S.R **పార్క్ లో ఆసక్తి గల సందర్శకులు పైన తెలిపిన కార్యక్రమాలను జరుపుకొనుటకు రేట్లు మరియు నియమ నిబంధనలను తయారు చేసి స్థాయి సంఘం వారి ఆమోదం కొరకు ప్రతిపాదనలు సమర్పించడమైనది.**

**(**Rc.H**1-123156/2022)**

13/45- **ది మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు ది.13-08-2024న గల లేఖ నందు** AP **మెట్రో రైల్ కార్పొరేషన్ వారు ఇప్పటికే వినయ్‌ఘర్ అపార్టుమెంటులో ఫ్లాట్ నెం..503ను కేటాయించినందున మరియు గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు విజయవాడ మరియు విశాఖపట్నంలలో మెట్రో రైలు ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయాలని ఆదేశించియున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న** APCRDA **కార్యాలయ సముదాయంలో** AP **మెట్రో రైల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడమైనది.** APCRDA **కార్యాలయ సముదాయం యొక్క నిర్మాణము 4 లేదా 5 నెలలు పట్టవచ్చు. అందువల్ల అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ కార్యాలయమును విజయవాడలోని** APCRDA **కేంద్ర కార్యాలయానికి మార్చే వరకు కార్యాలయం యొక్క వసతి అనివార్యమైనందున, గౌరవ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రివర్యులు ఆదేశాల ప్రకారం విజయవాడ, బృందావన్ కాలనీ నందలి వినయ్‌ఘర్ అపార్ట్‌మెంట్ నందు అందుబాటులో ఖాళీగా ఉన్న ఫ్లాట్ నెం.303 మరియు 505లను ఆఫీసు వసతిగా తాత్కాలికంగా అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్‌కు అద్దె ప్రాతిపదికన కేటాయించవలసినదిగా కోరినారు.**

**అందుపై, బృందావన కాలనీ నందలి విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వినయ్‌ఘర్ అపార్ట్‌మెంట్ నందు 910 చ.అడుగుల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.303 మరియు 1128 చ.అడుగుల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.505లు ఖాళీగా వున్నవని రెవిన్యూ ఇనస్పెక్టరు-**III **(ఎస్టేట్స్) వారు రిమార్కుల నందు తెలియజేసియున్నారు.**

**ప్రభుత్వము వారు** G.O.Ms.No.**37,** Finance **(**FMU-TR&B**)** Department, dt.**07-03-2016 నందు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయములు ప్రైవేటు బిల్డింగ్ లలో ఏర్పాటు చేసుకొను సందర్భములో చెల్లించవలసిన అద్దెను విజయవాడ ప్రాంతములో చ.అ నకు రూ.15/-లు చెల్లించవలసినదిగాను మరియు ప్రతి రెండు సంవత్సరముల లీజు కాలము తదుపరి నిర్ణయించిన అద్దెపై 5% పెంపుదలతో చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసి యున్నారు.**

కావున, ది మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు కోరిన విధముగా బృందావన కాలనీ నందు విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వినయ్‌ఘర్ అపార్ట్‌మెంట్ నందు 910 చ.అడుగుల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.303 మరియు 1128 చ.అడుగుల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.505ల నందు అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయమును ఏర్పాటు చేసుకొనుటకు, పై పేర్కొనిన ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి చ.అ నకు రూ.15/-లు చొప్పున లెక్కించగా, ఫ్లాట్ నెం.303కు నెలసరి అద్దె రూ.13,650/- (910 Sft. X Rs.15/- per Sft.) లుగా మరియు ఫ్లాట్ నెం.505కు నెలసరి అద్దె రూ.16,920/- (1128 Sft. X Rs.15/- per Sft.) లుగా నిర్ణయిస్తూ మరియు ప్రతి రెండు సంవత్సరముల బ్లాక్ పీరియడ్ కు కొనసాగుచున్న అద్దెపై 5% పెంపుదలతో అద్దె వసూలు చేయుటకు గాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N5-112033/2024 – E.No.63939)

14/46- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని చిట్టినగర్ నందు డా. కె.ఎల్.రావు పార్క్ ఇండోర్ స్టేడియమును నూతనముగా నిర్మించి ఆధునికమైన బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేసి నగర క్రీడాకారులకు అందుబాటులోనికి తీసుకురావటం జరిగినది. నగరపాలక సంస్థ ఆదాయ వనరుల సమీకరణ మరియు ఇండోర్ స్టేడియము సక్రమ నిర్వహణ చేయుటకు, ప్రస్తుతము గాంధీజీ ఇండోర్ స్టేడియము, వన్ టౌన్ నందు వసూలు చేయబడుచున్న విధముగా డా. కె.ఎల్.రావు పార్క్ ఇండోర్ స్టేడియము నకు రుసుములను దిగువ పేర్కొనిన ప్రకారము నిర్ధారించవలసియున్నది.

| క్రమ సంఖ్య | క్రీడా ప్రాంగణము పేరు | ప్రస్తుత రుసుము | | | |
|---|---|---|---|---|---|
| | | పెద్దలకు | | విద్యార్థులకు | |
| | | సభ్యత్వ రుసుము | నెల వారీ రుసుము | సభ్యత్వ రుసుము | నెల వారి రుసుము |
| 1 | డా. కె. ఎల్. రావు పార్క్ ఇండోర్ స్టేడియము, చిట్టినగర్. | 2000/- | 800/- | 1000/- | 400/- |

కావున పై పేర్కొన్న విధముగా డా. కె.ఎల్.రావు పార్క్ ఇండోర్ స్టేడియము నెలవారీ రుసుములను నిర్ణయించుటకు ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘం వారి అనుమతి కొరకు సమర్పించటమైనది.

(ఆర్‌సి.స్పోర్ట్స్ /116809/2024)

15/47- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగు విభాగము నందు గత 6 సంవత్సరముల నుండి పనిచేయుచున్న ఇద్దరు (2) టెక్నికల్ వర్క్ ఇన్స్పెక్టర్లను స్థాయి సంఘము వారు S.C No.S.C/2023-2024/121, తేది.21-09-2023న ది.01-10-2023 నుండి ది.30-09-2024 వరకు కొనసాగించుటకు ఆమోదము తెలిపినారు.

విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగు విభాగము నందు ప్రస్తుతము 6 సంవత్సరముల నుండి పనిచేయుచున్న ఇద్దరు (2) టెక్నికల్ వర్క్ ఇన్స్పెక్టర్లు అనగా 1) బి. రాజ్యలక్ష్మి 2) సి.హెచ్. అహాజ్య సింగ్ సేవలు అవసరము కలదు. కావున వీరి ఇరువురికీ ఒక్కొక్కరికి నెలకు రూ.25,212/-లు చొప్పున ఇ.పి.యఫ్ @ 13% కలిపి ది.01-10-2024 నుండి ది.30-09-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిలో కొనసాగించుటకు రూ.6,84,000/- అంచనాలను తయారు చేసి, ఈ మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఇచ్చుటకు వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించటమైనది.

(ఆర్.సి/సి.ఇ/ఇ ఇ–III/106605/2015)

16/48- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వర్క్స్ డివిజన్-1 నందు ఈ. వేంకటేశ్వర్లు, S/o.రాములు డోర్ నెం.6-1-30/3 కు మంచి నీటి కుళాయి కనెక్షన్ (HSC No.1073118390) లేకుండా నీటి పన్ను వచ్చుచున్నది మరియు పంపు పన్ను పూర్తిగా రద్దు చేయవలసిందిగా అర్జీదారుడు తెలిపినారు. ఈ యొక్క అర్జీను క్షేత్రస్థాయిలో ఇంటి పరిసరాల్లో పరిశీలించగా మంచినీటి కుళాయి కనెక్షన్ లేదు అని గుర్తిచడమైనది. మరియు రికార్డ్స్ నందు పరిశీలించగా అర్జీదారుని ఇంటికి తేది.01-04-1993 నుండి నీటి పన్ను వస్తున్నదని నిర్ధారించడమైనది మరియు March 2013 వరకు నీటి పన్ను కూడా కట్టడం జరిగినది కానీ April 2013 నుండి అర్జీదారుడు నీటి పన్ను కట్టడం ఆపేశారు. ప్రస్తుతం April 2013 నుండి March 2025 వరకు నీటి పన్ను బకాయీ మొత్తం Rs.60,360.00 ఉన్నది.

ఇందుపై నీటి కుళాయి కనెక్షన్ ను ఆన్ లైన్ లో తొలగించుటకు ప్రస్తుతం ఉన్న బకాయి మొత్తము చెల్లించిన పిదప మాత్రమే వీలు పడుతుందికానీ నీటి కుళాయి కనెక్షన్ లేకుండా నీటి పన్ను చెల్లించుటకు అర్జీదారులు నిరాకరించియున్నారు.

ఇందు నిమిత్తం పైన తెలిపిన విధంగా వర్క్స్ డివిజన్-1 పరిధిలో మంచినీటి కుళాయి కనెక్షన్ కు సంబంధించి పంపు లేకుండా పన్ను వచ్చుచున్నది. సదరు వివరములు ఈ క్రింది పట్టిక లో తెలియచేయటమైనది.

| S.No. | Division No. | Name and Address of the Petitioner | Assessment No. | Water Tap Connection HSC No. | Date from which water tax is being recieved | Pending Water Tax Dues in Rs. (as on today) | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 49 | E. Venkateswarlu S/o. Ramulu D.No:6-1-30/3 Revenue ward:35, Tailor peta, Vijaywada. | 1073019096 | 1073118390 | 01/04/1993 | 60,360 | No Water tap Connection but levied Water tax in Demand notice. |

కావున పైన పట్టికలోని నీటి పన్ను బకాయిను రద్దు చేసి ఇకపై నీటి పన్ను రాకుండా చేయుటకు గాను CDMA వారికి లేఖ పంపుటకు అనుమతి కోరుచూ రాసిన ప్రియాంబుల్ ను స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E6-112658/2024)

17/49- **విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన డా.యస్.టి.ఆర్. పార్కింగ్-కం-కమర్షియల్ కాంప్లెక్సులో మొదటి అంతస్థు నందు నూతనముగా నిర్మించబడిన షాపులలో మిగిలిన 41 షాపులకు టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించుటకు టెండర్లను ఆహ్వానించుటకు S1 టైపు 144 చదరపు అడుగులు, S2 టైపు 212 చదరపు అడుగులు మరియు S3 టైపు 236 చదరపు అడుగుల విస్తీర్ణములు మరియు యితర వివరములతో ది.14-08-2024న టెండరు నోటీసును జారీ చేసి, ది.15-08-2024న దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము టెండరు కమిటీ వారి సమక్షములో ది.23-08-2024న నగరపాలక సంస్థ సర్కిల్-II కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షన్ నందు టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.**

**డా. యస్.టి.ఆర్. పార్కింగ్-కం-కమర్షియల్ కాంప్లెక్సు, మొదటి అంతస్థు నందలి 4 సింగిల్ షాపులకు మరియు 8 డబుల్ షాపులకు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొన్న టెండరుదారుల వివరములు ఈ క్రింద పట్టిక నందు తెలియజేయటమైనది.**

| వ. నెం. | షాపు నెం., టైపు & విస్తీర్ణము చ.అ.లలో | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | FF4 S3 Type 236 Sft. | Manaram, S/o Bavaram | 5,79,720/- | 6,01,720/- | 5,95,000/- | 1,44,492/- | 22,951/- | Single Bidder |
| 2 | FF12 S3 Type 236 Sft | Moduga Ramanjaneyulu, S/o M.Gangaraju | 5,79,720/- | 5,90,000/- | 5,92,000/- | 1,44,930/- | 22,951/- | Single Bidder |
| 3 | FF13 S3 Type 236 Sft | Karrela Sankar, S/o K.Ramana | 5,79,720/- | 5,90,000/- | 5,81,000/- | 1,44,930/- | 22,951/- | Single Bidder |
| 4 | FF15 S3 Type 236 Sft | Pagidipalli Raju, S/o P.PapaRao | 5,79,720/- | 5,84,836/- | 5,84,725/- | 1,44,930/- | 22,951/- | Single Bidder |
| 5 | FF2 + FF53 S3 Type 472 Sft | Suthar Bhimaram, S/o S.Peladram | 11,59,440/- | 11,78,440/- | 11,69,440/- | 2,89,860/- | 45,902/- | Single Bidder |
| 6 | FF3 + FF52 S3 Type 472 Sft | Jasaram Chowdary, S/o J.Peethajee | 11,59,440 | 11,79,440/- | 11,68,440/- | 2,89,860/- | 45,902/- | Single Bidder |
| 7 | FF16 + FF41 S3 Type 472 Sft | Akkala Sivarami Reddy, S/o A.Krishna Reddy | 11,59,440/- | 11,70,000/- | 11,63,600/- | 2,89,860/- | 45,902/- | Single Bidder |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 8 | FF18 + FF39 S3 Type 472 Sft | Vallabhaneni Balaji, S/o V.Ramachandra Rao | 11,59,440/- | 11,79,999/- | 11,64,440/- | 2,89,860/- | 45,902/- | Single Bidder |
| 9 | FF19 + FF38 | Tulugu Kranthi Kumar, S/o T.Srinivas | 11,59,440/- | 11,70,000/- | 11,62,800/- | 2,89,860/- | 45,902/- | Single Bidder |
| 10 | FF20 + FF37 S3 Type 472 Sft | Saragada Durga Prasad, S/o S.Apparao | 11,59,440/- | 11,70,000/- | 11,60,999/- | 2,89,860/- | 45,902/- | Single Bidder |
| 11 | FF86 + FF95 S1+S2 Type 356 Sft | Vatti Sailokesh Reddy, S/o V.Venkateswara Reddy | 8,74,492/- | 8,85,116/- | 8,99,492/- | 2,18,623/- | 34,621/- | Single Bidder |
| 12 | FF1 + FF54 S3 Type 472 Sft | Dayaram, S/o Mavaram | 11,59,440/- | 11,80,440/- | 11,75,000/- | 2,89,860/- | 45,902/- | Highest Bidder |
| 13 | | Krishna Kumar Chowdary, S/o Mavaram | 11,59,440/- | 11,74,440/- | 11,72,000/- | 2,89,860/- | 45,902/- | -- |

పై పట్టికలో వివరించబడిన గుడ్ విల్ హెచ్చు మొత్తము ఆఫర్ చేయబడిన వివరములను Column No.8 లో పేర్కొనబడినది.

పైన తెలియజేయబడిన Column No.2 లో చూపబడిన షాపులకు టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారులు (Column No.3 లో చూపబడిన) మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మరియు మొత్తము గుడ్ విల్ పై GST @ 18% మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్ గాను, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.15,000/-ల చొప్పున నగరపాలక సంస్థ, ఇంజనీరింగ్ విభాగమునకు చెల్లించే విధముగా, తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి Column No.8లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N3-135579/2016 – E.No.22237)

18/50- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.13.08.2024 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.29.01.2024 నుండి 31-07-2024 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 151 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

**కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.29.01.2024 నుండి 31-07-2024 వరకు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 151 పనులు రూ.602.17 లక్షలు వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి** Ratification **ఆమోదము కొరకు ఉంచటమైనది.**

**(ఆర్.సి.**EE**3-101422/2024)**

19/51- **విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గాంధీనగర్ నందు గల కందుకూరి కళ్యాణ మండపమును శ్రీ అల్లం పూర్ణచంద్రరావుకు 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.14-07-2020 నుండి ది.13-07-2023 వరకు ఒక సంవత్సరమునకు లీజు అద్దె రూ.22,40,021/-లు మరియు** GST @ **18% రూ.4,03,204/-లతో కలిపి రూ.26,43,224/-లు చెల్లించు షరతుపై లీజుకు కేటాయిస్తూ తీర్మానించిన స్థాయి సంఘము వారి తీర్మానము నెం.**SC/**2021-2022/13/125, ది.06-12-2021ను చదవడమైనది.**

**శ్రీ అల్లం పూర్ణచంద్రరావు, లీజుదారుడు కందుకూరి కళ్యాణ మండపము యొక్క లీజు కాలపరిమితి ది.13-07-2023తో ముగిసినందున, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంచి చెల్లించుటకు అంగీకారము తెలియజేయుచూ మరియొక మూడు సంవత్సరముల కాలము లీజు పొడిగించవలసినదిగా కోరియున్నారు.**

**అందుపై తెలియజేయునదేమనగా, కందుకూరి కళ్యాణ మండపము టెండరు-కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా హెచ్చు టెండరుదారుడైన శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారికి సంవత్సరపు అద్దె రూ.7,03,000/-లు మరియు అమలులో ఉన్న సర్వీస్ టాక్స్ తో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది.14-07-2008 నుండి 13-07-2011 వరకు లీజుకు కేటాయించడమైనది. తదుపరి క్రమానుగతముగా 13-07-2023 వరకు ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల చేయుచూ లీజు పొడిగించడమైనది. లీజుదారుడు ఎటువంటి బకాయిలు లేకుండా లీజు మొత్తము చెల్లించియున్నారు. ప్రభుత్వ విధివిధానాల ననుసరించి, లీజు కాలపరిమితి 25 సంవత్సరములకు లోబడి ఉన్నది.**

**కందుకూరి కళ్యాణ మండపము లీజుదారుడు అయిన శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గౌరవ హైకోర్టు నందు** W.P.No.**17914/2024 దాఖలు చేయగా, గౌరవ హైకోర్టు వారు పిటీషనర్ యొక్క అర్జీ ది.01-06-2023ని చట్టం ప్రకారం పరిగణనలోకి తీసుకోవాలని, త్వరితగతిన సదరు అర్జీని పరిష్కరించి, గౌరవ హైకోర్టు వారు జారీ చేసిన ఉత్తర్వుల తేదీ నుండి ఎనిమిది (8) వారాల వ్యవధిలో లీజు పొడిగించవలసినదిగా కోరిన దరఖాస్తుపై అమలులో వున్న రూల్సు అనుసరించి తగు విధమైన ఉత్తర్వులను జారీ చేయుచూ లీజుదారునికి సమాచారము తెలుపవలసినదిగా ఆదేశించియున్నారు.**

**తదుపరి, గౌరవ హైకోర్టు వారు** W.A.No.**676/2017 కేసులో ది.16-06-2017న వెలువరించిన తీర్పు నందు** A.P. Municipalities **(**Regulation of Receipts **&** Expenditure**)** Rules, **1968 నందలి** Rule-**12 (4) మునిసిపల్ కార్పొరేషన్స్ కి వర్తించవని ఉత్తర్వులు జారీ చేసినందున,** G.O.Ms.No.**56,** MA&UD Department, Dt.**05-02-2011 నందు జారీ చేసిన ఉత్తర్వులకు పూర్వము అనుసరించిన విధానము ప్రకారము అనగా, 1) భవన పరిసరములలో కొనసాగుచున్న అద్దె విలువ లేదా 2) ప్రస్తుతము సదరు ప్రాంగణమునకు చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంపుదల లలో అత్యధికముగా వున్న మొత్తమును అద్దె విలువగా నిర్ణయించవలసి యున్నది.**

**తదుపరి, సమీప ప్రస్తుత అద్దె విలువ ఆధారముగా నిర్ణయించిన అద్దె కన్నా ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంపుదల అధికముగా వున్నందున లీజు అద్దె 33 1/3% రూ.7,46,599/-లు పెంచి రూ.29,86,620/-లు సంవత్సరపు అద్దెగా నిర్ణయించి మరియు దీనిపై అమలులో వున్న** GST @ **18% రూ.5,37,592/-లు వెరశి రూ.35,24,212/-లతో కలిపి చెల్లించు షరతుపై లీజుదారుడు శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారికి కందుకూరి కళ్యాణ మండపము యొక్క లీజును మరియొక 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.14-07-2023 నుండి 13-07-2026 వరకు పొడిగించుటకుగాను వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.**

**(**Rc.N**4-22184/2002 –** E.No**.58809)**

20/52- **విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-07-2024 నుండి ది.31-07-2024వ తేదీ వరకు ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.**

**[**Rc.E.O.A. No**.1/96 (**B**2)]**

**సెక్రటరీ,**

**విజయవాడ నగరపాలక సంస్థ.**

**టు:**

**స్థాయీ సంఘు ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,**

**స్థాయీ సంఘు సభ్యులకు.**

**నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,**

**,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,**

**,, అందరు అధికారులకు,**

**,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,**

**,, కమీషనరు గారి టేబులునకు,**

**,, నోటీసు బోర్డునకు.**

**ది.30-08-2024వ తేదీ శుక్రవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

***

21/53- విజయవాడ నగరపాలక సంస్థ నందు 4 పట్టణ నిరాశ్రయుల వసతి గృహములు VMC జనరల్ ఫండ్స్ నుండి నిర్వహించబడుచున్నవి. ఈ నాలుగు షెల్టర్స్ కు ఓ & ఎం ఛార్జ్ లు (Operation and Maintenance charges) VMC వారు 1 సంవత్సర కాలము ఇవ్వడం జరిగినది.

షెల్టర్స్ యొక్క కాలపరిమితి (MoU) హనుమాన్ పేట షెల్టర్ కు ది.31-03-2024, సితార సెంటర్ షెల్టర్ కు ది.08-03-2024, రాణీగారి తోట షెల్టర్ కు ది.31-03-2024, వెహికల్ డిపో ఏరియా షెల్టర్ కు ది.31-08-2024 తో ముగిసియున్నవి.

2024-25 సంవత్సరమునకు నిరాశ్రయుల వసతి గృహముల ఆపరేషన్ & మైన్టేనన్స్ Executive Authority వారి ఆదేశముల ననుసరించి ఈ క్రింది విధముగా కేటాయింపు చేయడమైనది.

1)Hanumanpet Shelter - Sri Saraswathi Educational and Rural Development Society, Regd.No.434/1996

2)Sithara Center Shelter - Integrated Human Development Organisation IHDO, Regd.No.106/2014

3)Ranigari Thota Shelter - Poojitha Mahila Society of Social Development, Regd.No.286/2014

4)Vehicle Depot Shelter - Roots Health Foundation - P385/32/2007

కావున పైన తెలిపిన ప్రకారము నాలుగు షెల్టర్స్ ను 1 సంవత్సర కాలము నిర్వహించుటకు ఈ క్రింది విధముగా ఓ & ఎం ఛార్జ్ లు (ఆపరేషన్ & మైన్టేనన్స్ ఛార్జీలు) చెల్లించవలెను.

1) హనుమాన్ పేట షెల్టర్ (100 పడకల సామర్ధ్యము) ను నిర్వహించుటకు Sri Saraswathi Educational and Rural Development Society, Regd.No.434/1996 వారికి ఓ & ఎం ఛార్జ్ లు రూ.12,00,000/-లు G.O.Ms.No.511 M.A & U.D (UBS) Department, Dt.28-12-2013 మరియు G.O.Ms.No.347, Dt.29-10-2018 M.A & U.D (UBS) Department ప్రకారము చెల్లించు విషయమై

2) సితార సెంటర్ షెల్టర్ (100 పడకల సామర్ధ్యము) ను నిర్వహించుటకు Integrated Human Development Organisation IHDO Regd.No.106/2014 వారికి ఓ & ఎం ఛార్జ్ లు రూ.12,00,000/-లు G.O.Ms.No.511 M.A & U.D (UBS) Department, Dt.28-12-2013 మరియు G.O.Ms.No.347, Dt.29-10-2018 M.A & U.D (UBS) Department ప్రకారము చెల్లించు విషయమై

3) రాణిగారి తోట షెల్టర్ (50 పడకల సామర్ధ్యము) ను నిర్వహించుటకు Poojitha Mahila Society of Social Development Regd.No.286/2014 వారికి ఓ & ఎం ఛార్జ్ లు రూ.6,00,000/-లు G.O.Ms.No.511 M.A & U.D (UBS) Department, Dt.28-12-2013 మరియు G.O.Ms.No.347 Dt.29-10-2018 M.A & U.D (UBS) Department ప్రకారము చెల్లించు విషయమై

4) Vehicle Depot Shelter (100 పడకల సామర్ధ్యము) ను నిర్వహించుటకు Roots Health Foundation - P385/32/2007 వారికి ఓ & ఎం ఛార్జ్ లు రూ.12,00,000/-లు G.O.Ms.No.511 M.A & U.D (UBS) Department, Dt.28-12-2013 మరియు G.O.Ms.No.347, Dt.29-10-2018 M.A & U.D (UBS) Department ప్రకారము ది.01-09-2024 నుండి చెల్లించు విషయమై తగు నిర్ణయం కొరకు స్టాండింగ్ కమిటి వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.
(ఆర్.సి యు4-138078/2019)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 30-08-2024**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.30-08-2024 శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.30-08-2024న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/33 | ధృవీకరించడమైనది. |
| 2/34 | వాయిదావేయడమైనది. |
| 3/35 | ఆమోదించడమైనది. |
| 4/36 | ఆమోదించడమైనది. |
| 5/37 | ఆమోదించడమైనది. |
| 6/38 | ఆమోదించడమైనది. |
| 7/39 | ఆమోదించడమైనది. |
| 8/40 | వాయిదావేయడమైనది. |
| 9/41 | వాయిదావేయడమైనది. |
| 10/42 | పాయకాపురం నందు నూతనముగా అభివృద్ధి చేసిన డా. వై.యస్.ఆర్. పార్కు నకు నిర్ణయించిన ప్రవేశ రుసుమును రివర్ ఫ్రంట్ పార్కునకు కూడా ప్రవేశ రుసుముగా నిర్ణయించుచూ తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 11/43 | పాయకాపురం నందు నూతనముగా అభివృద్ధి చేసిన డా. వై.యస్.ఆర్. పార్కు నకు నిర్ణయించిన ప్రవేశ రుసుమును RRR Knowledge Centre & Park, Ajith Singh Nagar నకు కూడా ప్రవేశ రుసుముగా నిర్ణయించుచూ తీర్మానించడమైనది. |
| 12/44 | ఆమోదించడమైనది. |
| 13/45 | ఆమోదించడమైనది. |
| 14/46 | డా. కె.ఎల్. రావు పార్కు ఇండోర్ స్టేడియము నందు నెలవారీ రుసుములను పెద్దలకు సభ్యత్వ రుసుమును రూ.1000/-లుగా, నెలవారీ రుసుమును రూ.500/-లుగా మరియు విద్యార్థులకు సభ్యత్వ రుసుమును రూ.500/-లుగా, నెలవారీ రుసుమును రూ.200/-లుగా నిర్ణయిస్తూ ఆమోదించడమైనది. |
| 15/47 | వాయిదాపేయడమైనది. |
| 16/48 | ఆమోదించడమైనది. |
| 17/49 | ఆమోదించడమైనది. |
| 18/50 | సంబంధిత అధికారులు పరిశీలించి పూర్తి నివేదికతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 19/51 | ఆమోదించడమైనది. |
| 20/52 | రికార్డు చేయడమైనది. |
| | **<u>Additional Agenda</u>** : |
| 21/53 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 20 | 52 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-7-2024 నుండి 31-7-2024 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. సెం. | వివరములు | 1-7-2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-7-2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 27,72,53,985 | 19,66,20,967 | 47,38,74,952 | 9,76,08,559 | 37,62,66,393 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 2,35,42,027 | 65,48,639 | 3,00,90,666 | 2,03,98,091 | 96,92,575 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 42,62,63,127 | 20,88,72,291 | 63,51,35,418 | 18,25,013 | 63,33,10,405 |
| 3 | అమృత్ పథకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 5,19,74,324 | 0 | 5,19,74,324 | 0 | 5,19,74,324 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 206,16,56,572 | 0 | 206,16,56,572 | 0 | 206,16,56,572 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,60,993 | 0 | 4,60,993 | 0 | 4,60,993 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 3,72,798 | 0 | 3,72,798 | 0 | 3,72,798 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 14,93,655 | 0 | 14,93,655 | 0 | 14,93,655 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,58,371 | 0 | 2,58,371 | 0 | 2,58,371 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 12,65,110 | 0 | 12,65,110 | 0 | 12,65,110 |
| 6 | రే (RAY) | 1,18,60,591 | 0 | 1,18,60,591 | 0 | 1,18,60,591 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,56,723 | 0 | 32,56,723 | 0 | 32,56,723 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 3,45,07,857 | 0 | 3,45,07,857 | 0 | 3,45,07,857 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 49,082 | 0 | 49,082 | 0 | 49,082 |
| 10 | లబ్ధిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 5,43,355 | 0 | 5,43,355 | 0 | 5,43,355 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,42,569 | 0 | 17,42,569 | 0 | 17,42,569 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-7-2024 నుండి 31-7-2024 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 1-7-2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-7-2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,42,482 | 0 | 2,42,482 | 0 | 2,42,482 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 8,585 | 0 | 8,585 | 0 | 8,585 |
| 15 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 16 | యం పి ఫండ్స్ (M.P.Grant) | 23,83,807 | 0 | 23,83,807 | 0 | 23,83,807 |
| 17 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 11,65,126 | 0 | 11,65,126 | 0 | 11,65,126 |
| 18 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 19 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 31,881 | 0 | 31,881 | 0 | 31,881 |
| 20 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 12,10,188 | 0 | 12,10,188 | 0 | 12,10,188 |
| 21 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 3,31,732 | 0 | 3,31,732 | 0 | 3,31,732 |
| 22 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 50,60,788 | | 50,60,788 | 0 | 50,60,788 |
| 23 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 24 | దుర్గగుడి అభివృద్ధి నిధులు | 12,55,838 | | 12,55,838 | 0 | 12,55,838 |

| 1-7-2024 నుండి 31-7-2024 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక (3) | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 20,74,21,640 |
| 2 | ఇతర పన్నులు | 3,41,99,442 |
| 3 | వృత్తి పన్ను | 2,02,40,108 |
| 4 | ట్రాన్స్ఫర్ డ్యూటీ | 7,87,73,925 |
| 5 | ఇతరములు | 6,48,58,143 |
| | మొత్తం | 40,54,93,258 |
| | ఖర్చులు | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 4,67,78,122 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 49,51,378 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,31,100 |
| 4 | సిబ్బంది జీత భత్యములు | 49,44,579 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 6,84,476 |
| 6 | ఇ పి ఎఫ్ చెల్లింపులు | 3,58,503 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 55,41,697 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 1,16,404 |
| 9 | ఇంజినీరింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 11,20,787 |
| 10 | అక్కౌంట్స్ సెక్షన్ "సి" బిల్లులు | 1,94,040 |
| 11 | వెహికల్ డిపో "సి" బిల్లులు | 28,45,448 |
| 12 | పి. అర్.ఓ. సెక్షన్ "సి" బిల్లులు | 1,25,961 |
| 13 | హెల్త్ సెక్షన్ "సి" బిల్లులు | 12,93,649 |
| 14 | వాయిస్ సెక్షన్ "సి" బిల్లులు | 2,38,004 |
| 15 | యు. సి. డి. సెక్షన్ "సి" బిల్లులు | 9,80,000 |
| 16 | ఎస్టేట్ సెక్షన్ "సి" బిల్లులు | 4,64,156 |
| 17 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సి" బిల్లులు | 7,14,130 |
| 18 | జోనల్ కమీషనర్ - I "సి" బిల్లులు | 36,770 |
| 19 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 10,000 |
| 20 | టెలిఫోన్ బిల్లులు | 2,60,427 |
| 21 | పోస్టల్ ఛార్జీలు | 9,000 |
| 22 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,77,61,523 |
| 23 | పెట్రోల్ కొనుగోలు | 11,65,648 |
| 24 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,28,060 |
| 25 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 9,10,746 |
| 26 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 3,29,251 |
| 27 | పి. అర్.ఓ. గౌరవ వేతనము | 39,700 |
| 28 | యస్ బి ఐ లోన్ చెల్లింపులు | 49,75,000 |
| | మొత్తము | 9,76,08,559 |

4

విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 1-7-2024 నుండి 31-7-2024 వరకు పంపబడిన బిల్లుల వివరములు

| వ.నెం. | వివరములు | మొత్తం (రూ.) |
|---|---|---|
| 1 | ఆర్ & బి వారికి చెల్లింపులు | 18,25,013 |
| | **మొత్తము** | **18,25,013** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

28/8/24
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

28/08/24
M3

28/8/24
S